హరహర మహాదేవ


శివ నాగలింగేశ్వర ఆలయంలో .. ఆలయ ధర్మకర్త ఎస్‌జీ గౌరీ మోహన్ దంపతులు

ఘనంగా మహా శివరాత్రి వేడుకలు
కిటకిటలాడిన శివాలయాలు

మహా శివరాత్రి వేడుకలను అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు జామునే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. పరమశివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాల నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు. పలు ఆలయాల్లో భజనలు, గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


శంకర్‌బాగ్ శివాలయంలో..


రుద్రాభిషేకంలో భక్తులు ధీరజ్, ప్రవళ్లిక


పబ్లిక్‌గార్డెన్ శివాలయంలో రాష్ట్ర బజరంగ్‌దళ్ అధ్యక్షుడు లచ్చుగుప్తా


అర్ధనారీశ్వర అలంకరణలో మహంకాళేశ్వర ఆలయ అమ్మవారు


జాంబాగ్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు నరేందర్‌యాదవ్ తదితరులు


అభిషేకం నిర్వహిస్తున్న గ్రేటర్ బీఆర్‌ఎస్ నాయకుడు ఎస్.ధన్‌రాజ్


పురానాపూల్ కాశిబుగ్గ మందిర్‌లో.. మాధవీలత, బాబన్న


పురానాపూల్ శివాలయంలో జస్టిస్ రాధికా జైశ్వాల్, దళితరత్న అవార్డు గ్రహీత మాణిక్‌రావు


కాగజ్‌గూడ శివాలయంలో బీఆర్‌ఎస్ నాయకుడు కుమార్


ఫతే దర్వాజలో..


గుడిమల్కాపూర్ ఆలయంలో.. సుజాతను సత్కరిస్తున్న నిర్వాహకులు


సురాభాండేశ్వర ఆలయంలో..


హిందీనగర్ శివాలయంలో..


దబీర్‌పురా సునార్‌గల్లీలోని నర్సింగ్ ఆలయంలో..


గుడిమల్కాపూర్ త్రయంబకేశ్వర ఆలయంలో..


పిచ్చేశ్వర నాగేశ్వర శివపంచాయతన శివాలయంలో.. కె.వెంకటేశ్ తదితరులు


బాబా గోవింద్‌దాస్ మఠ్‌లో.. అభినవ సోషల్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధి లక్ష్మీనారాయణ తదితరులు


ఛత్రినాకలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఎస్.పి.క్రాంతి కుమార్ తదితరులు


గౌండ్ల మఠంలో నవీన్‌కుమార్ గౌడ్, నిర్మల నీలకంఠం గౌడ్ తదితరులు

అన్నింటా ఆమె..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు రంగాల్లో సేవలంది స్తున్న మహిళలను స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు సన్మానిం చారు. ఈ సందర్భంగా మహిళలతో కేక్ కట్ చేయించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం వేడుకలు



మెహిదీపట్నం ఆర్టీసీ డిపోలో.. ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి


సలమా ఆసుపత్రిలో.. అదనపు డీసీపీ మహ్మద్ అష్పాక్


పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్

బాగా చదివి మంచి పౌరులుగా ఎదగాలి

గోల్కొండ: బాగా చదివి మంచి పౌరులుగా ఎదిగాలని ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అస దుద్దీన్ ఒవైసీ అన్నారు. శుక్రవారం ఆయన గోల్కొండ వన్ మోర్ నగర్‌లోని మైనార్టీ గురు కుల విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ మోడల్స్‌ను ఆయన తిలకించారు. ప్రభుత్వం అన్ని రకాలుగా మీకు అండగా ఉంటుందని తమ గురువులను గౌరవిస్తూ కష్టపడి చద వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్, మజ్లిస్ నాయకులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

జోరుగా పండ్ల అమ్మకాలు

గోల్కొండ: శివరాత్రిని పురస్కరించుకొని పం డ్ల అమ్మకాలు శుక్రవారం జోరుగా సాగాయి. గుడిమల్కాపూర్ మార్కెట్, రైతుబజార్ చౌరస్తా, షేక్‌పేట్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పండ్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. మరోవైపు లారీలు, డీసీఎంలు, ఆటో ట్రాలీలలో సైతం నగర శివారు ప్రాంతాల నుంచి పండ్లు భారీగా నగరానికి వచ్చాయి. పుచ్చకాయ, అరటి లాంటి పండ్లు బాగా అమ్ముడ య్యాయి. జామ, అరటి, పైనాపిల్ లాంటి పండ్ల రేట్లు మామూలు రోజుల కంటే రెట్టింప య్యాయి. అయితే పుచ్చకాయ మాత్రం రూ.20–25 కిలో చొప్పున అమ్ముడయ్యాయి.


షేక్‌పేట్ వద్ద..

సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

అబిడ్స్: టీటీడీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం రేవంత్ రెడ్డిని టీటీడీ అడ్వైజరి కమిటీ వైస్ చైర్మన్ మెట్టు రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రిని కలిసి ఆయన ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసి పూజల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 17వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని ఆయన పేర్కొన్నారు.


రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైస్ చైర్మన్ మెట్టు రాఘవేంద్ర

భవానీనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాలస్వామి

గౌలిపురా: భవానీనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.బాల స్వామి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఎం.రవీందర్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో బాలస్వామిని నియమిస్తూ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



చరిత్రను కాపాడుకోవడం అందరి బాధ్యత


ప్రారంభోత్సవంలో మౌలానా ముఫ్తీ మహమ్మద్ మహబూబ్ షరీఫ్, మౌలానా డాక్టర్ మహమూద్ షరీఫ్ తదితరులు

చార్మినార్: చారిత్రక విషయాలు తమకు ఎన్నో విషయాలను తెలియజేస్తాయని.. చరిత్రను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని మౌలానా ముఫ్తీ మహమ్మద్ మహబూబ్ షరీఫ్ అన్నారు. రాయల్ ఇండియన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన హిస్టరీ ఆఫ్ ఇస్లామిక్ హెరిటేజ్ ఎక్స్‌పోను ఆయన ప్రారంభించి పురాతన ఇస్లామిక్ విషయాలను పరిశీలించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పోలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు పాల్గొని ఎక్స్‌పోను తిలకించారు. ఈ కార్యక్రమంలో మౌలానా డాక్టర్ మహ్మద్ మహమూద్ షరీఫ్, ప్రొఫెసర్ ఎస్.ఎ. ముజీబ్ బేదార్, మౌలానా డాక్టర్ మహ్మద్ ఫజీలుల్లా షరీఫ్, మౌలానా డాక్టర్ మహ్మద్ షఫీవుల్లా ఖాన్‌లతో పాటు రాయల్ ఇండియన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ సిబ్‌గుతుల్లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

దీపక్ జాన్‌కు సన్మానం

గౌలిపురా: తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా నియమితులైన దీపక్ జాన్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ ఘనంగా సన్మానించారు. గురువారం నాంపల్లి గృహకల్ప కాంప్లెక్స్‌లోని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన దీపక్ జాన్‌ను వెంకటేశ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.


దీపక్ జాన్‌ను సన్మానిస్తున్న వెంకటేశ్

నియామకం

నాంపల్లి: హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ హషం అల్వీ నియమితులయ్యారు. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ వలీవుల్లా సమీర్ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హషం అల్వీ మాట్లాడుతూ..తనపై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని కట్టుబెట్టినందుకు సంతోషంగా ఉందన్నారు. జిల్లా అధ్యక్షుడు మహ్మద్ వలీవుల్లా సమీర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


నియామకపు ఉత్తర్వులు అందుకుంటున్న సయ్యద్ హషం అల్వీ

గుడిమల్కాపూర్‌లో 'నారీశక్తి వందన్'

గోల్కొండ: మహిళా సాధికారిత కోసం ప్రధాని మోదీ ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని బీజేపీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్ అన్నారు. శుక్రవారం తాళ్లగడ్డలోని వనం ఝాన్సీ కమ్యూనిటీ హాల్‌లో నారీ శక్తి వందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నారీ శక్తివందన్‌కు సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళల స్వయం ఉపాధి కోసం, రాజకీయ హక్కుల సాధన కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని సీట్లను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. బీజేపీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు జి.సునీల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు నారీ శక్తి వందన్ పత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకుడు అమర్‌సింగ్

బహదూర్‌పురాలో కేజీ టు పీజీ కావాలి

చార్మినార్: ఇప్పటి వరకు తమ నియోజకవర్గంలో కేజీ టు పీజీ కాలేజీ లేదని.. దీంతో విద్యార్థులకు పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సాధ్యమైనంత వెంటనే కాలేజీ భవన నిర్మాణానికి ఆదేశాలు జారీ చేయాలని కాంగ్రెస్ పార్టీ బహదూర్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఫలక్‌నుమాలో మెట్రో రైల్ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన కలిసి శాలువా కప్పి సన్మానించిన అనంతరం వినతి పత్రం అందజేశారు. బహదూర్‌పురాలో పోలీస్ శాఖకు చెందిన ఎకరంన్నర స్థలం నిరుపయోగంగా ఉందని ఈ స్థలంలో కేజీ టు పీజీ కాలేజ్ భవన నిర్మాణం చేపడితే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.